గుంతలమయంగా రోడ్లు

- ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు
- ఏళ్లుగా మరమ్మతులకు నోచుకోని వైనం
- పట్టించుకోని అధికారులు


టేకులసోమారం వద్ద ఏర్పడిన గుంత


వెల్వర్తి- అరూర్ వెళ్లే దారిలో ధ్వంసమైన రోడ్డు

వలిగొండ : మండలంలోని పలు రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. దీంతో వాహనదారులు, ప్రజలు తీవ్రఅవస్థలు పడుతున్నారు. నిత్యం వందల సంఖ్యలో వాహనాలతో రద్దీగా ఉండే ప్రధాన రహదారులు సైతం దెబ్బతిని గుంతలమయంగా మారినా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ప్రధానంగా భువనగిరి – చిట్యాల ప్రధాన రహదారిపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నాయి. మండలంలోని అక్కంపెల్లి, మాందాపురం, టేకులసోమారం వద్ద రోడ్డు మరీ దారుణంగా ఉంది. రాత్రి సమయాల్లో ఈ రోడ్డుపై గుంతలను గుర్తించలేని వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. మండలంలో వెల్వర్తి – అరూర్ వరకు సుమారు 4 కిలోమీటర్ల మేర రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వర్షపు నీరు నిలవడంతో ఈ రోడ్డు ప్రయాణించాలంటేనే వాహనదారులు జంకుతున్నారు. వలిగొండ- చిట్యాల వెళ్లే మార్గంలో మూసీ వంతెనపై ఇనుప చువ్వలు తేలి ప్రమాదకరంగా ఉన్నాయి. నాగారం గ్రామ స్టేజీ, వలిగొండ- సుంకిశాల మీదుగా పులిగిల్లకు వెళ్లే రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. రహదారుల పరిస్థితి అధ్వానంగా ఉన్నా అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు కానీ పట్టించుకోవటం లేదని ఆయా గ్రామాల ప్రజలు, వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా స్పందించి దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



మండలంలోని వెల్వర్తి – అరూర్ కు వెళ్లే బీటీరోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో ఇబ్బందులు పడుతున్నారం. ఆటో నడిపి వచ్చిన సంపాదన ఆటో రిపేర్లకే సరిపోతుంది. పూట గడవడం కష్టంగా మారింది. అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నాం.

– నానచెర్ల రమేష్, ఆటో డ్రైవర్, వలిగొండ

గుంతలు పూడ్చాలి



రోడ్లన్నీ గుంతలమయంగా మారడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో వర్షపు నీరు నిలిచి రాత్రి వేళల్లో గుంతలను గుర్తించలేకపోతున్నాం. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి వెంటనే గుంతలు పూడ్చాలని కోరుతున్నాం.

–చిట్యాల స్వామి, ఆటో డ్రైవర్, వలిగొండ

మరమ్మతులు చేపడతాం

మండలంలోని మూసీ వంతెనపై, నాగారం వద్ద ఏర్పడిన పెద్ద గుంత, భువనగిరి – వలిగొండ ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలు పూడ్చడానికి నిధులు మంజూరయ్యాయి. కాంట్రాక్టర్ కు పనులు అప్పగించి వారం రోజుల్లో మరమ్మతు పనులు పూర్తి చేయిస్తాం.

– రాజశేఖర్ రెడ్డి, ఆర్అండ్‌బీ ఏఈ, వలిగొండ

క్లుప్తంగా

రేపు విద్యుత్ వినియోగదారుల సమావేశం

రామన్నపేట : విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 9న (సోమవారం) రామన్నపేట విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయ ఆవరణలో విద్యుత్ వినియోగదారుల సమావేశం నిర్వహించనున్నట్లు విద్యుత్ ఏడీఈ సీహెచ్ నరేష్‌కుమార్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకు సమావేశం కొనసాగుతుందన్నారు. సమస్యల పరిష్కారం కోసం వచ్చే వినియోగదారులు ఆధార్‌కార్డు, కరెంటుబిల్లు రశీదు తీసుకుని రావాలని సూచించారు. సబ్‌డివిజన్ పరిధిలోని రామన్నపేట, వలిగొండ మండలాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయడానికి ఆదివారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి రానున్నట్లు కమిషనర్ కె. నర్సింహారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక


కాంగ్రెస్‌లో చేరిన నాయకులు

గుండాల : గుండాల, పాచిల్ల గ్రామాలకు చెందిన పలువురు బీఆర్‌ఎస్ కార్యకర్తలు, నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీనివాస్‌మానే, డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, ఆలేరు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బీర్ల అయిలయ్య సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రొయ్యల నర్సయ్య, నారగాని దాస్ గౌడ్, ఎలగందుల వీరస్వామి, నాసా సత్యం, బండి సోమయ్య, పండుగ శ్రీను, బండి శ్రీను, పంగ రాములు, బి.ఏకస్వామి, స్వామి, పుల్లయ్య, వీరేశం, యాదగిరి, వీరస్వాములు తదితరులు పాల్గొన్నారు.

'గడప గడపకు ధర్మ సమాజ్ పార్టీ' కార్యక్రమం

భువనగిరి రూరల్ : మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో శనివారం గడప గడపకు ధర్మ సమాజ్ పార్టీ ప్రచార కార్యక్రమాన్ని ఆ పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు నరేందర్, నర్సింగ్ రాజ్, ప్రవీణ్, నవీన్, వెంకట్ పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి


క్రీడా సామగ్రి పంపిణీ చేస్తున్న సర్పంచ్

రామన్నపేట : యువత క్రీడల్లో రాణించాలని సర్పంచ్ ఉప్పు ప్రకాష్ అన్నారు. మండలంలోని లక్ష్మాపురంలో శనివారం స్పోర్ట్స్ మెటీరియల్‌ను యువకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ బత్తుల శంకరయ్య, పంచాయతీ కార్యదర్శి పోలెబోయిన రమేష్, సింగిల్‌విండో డైరెక్టర్ మంగళపల్లి కొండల్‌రెడ్డి, వార్డుసభ్యుడు చిత్రకంటి స్వామి తదితరులు పాల్గొన్నారు.

రైతుల అభ్యున్నతికి కృషి

భువనగిరి రూరల్ : రైతుల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని పీఏసీఎస్ చైర్మన్ అధ్యక్షుడు ఎలిమినేటి మల్లారెడ్డి అన్నారు. శనివారం చందుపట్ల పీఏసీఎస్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బల్గూరి మధు సూదన్ రెడ్డి, సుబ్బారు, మహేందర్, పల్లెర్ల స్వామి, తోటకూరి శంకరయ్య , చింతల వెంకట్ రెడ్డి, శ్రీమతి భూర్గు సౌజన్య, పెద్దింటి మల్లారెడ్డి, సీఈఓ నరసింహ, సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

వలిగొండ : మండలంలోని నాతళ్లగూడెంలో నూతనంగా నిర్మించనున్న శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయ మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి రూ. 25 వేల విరాళాన్ని శనివారం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మోటే నర్సింహ, ఉద్దగిరి భాస్కర్, ఉద్దగిరి శంకరయ్య, సైదులు, మస్కు నర్సింహ, ఉద్దగిరి సంజీవ, ఎట్టయ్య, రామనర్సింహ, మస్కు నర్సింహ, సుక్క కిషన్ పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీ స్కీంలపై ప్రచారం


ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని గాంధీనగర్, సాయినగర్ కాలనీలలో కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీంలపై శనివారం యూత్ కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మందుల సురేష్, నాయకులు పల్లపు సమ్మయ్య, శేఖరాచారి, లేవి, అవిశెట్టి కిరణ్ పాల్గొన్నారు.

అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడమే ధ్యేయం


పార్కు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ : చౌటుప్పల్‌ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడమే ధ్యేయమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణ కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించి మరోసారి గెలిపించాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్, సింగిల్‌విండో చైర్మన్‌లు వెన్‌రెడ్డి రాజు, చింతల దామోదర్‌రెడ్డి, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు ఎండీ.బాబాషరీఫ్, పోలోజు శ్రీధర్‌బాబు, తాడూరి శిరీషపరమేష్, ఆలె నాగరాజు, బండమీది మల్లేష్, బొడిగె అరుణబాలకృష్ణ, సుల్తాన్ రాజు, దండ హిమబిందు అరుణ్‌కుమార్, సందగళ్ల విజయసతీష్, కామిశెట్టి శైలజభాస్కర్, మత్స్యపారిశ్రామిక సంఘం జిల్లా అధ్యక్షుడు పాశం సంజయ్‌బాబు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు చక్రం జంగయ్య, ఆవుల రేణుక, నారెడ్డి అండాలు, రామకృష్ణ, నాయకులు ఎం.దయాకర్‌చారి, ఊడుగు శ్రీనివాస్, చింతల వెంకట్‌రెడ్డి, మాధవరెడ్డి, కొత్త పర్వతాలు, బీమిడి రాంరెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం


అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న మహేంద్రనాథ్

అడ్డగూడూరు : బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమైందని మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని డి.రేపాక గ్రామంలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కన్న వీరస్వామి, మాజీ సర్పంచ్‌లు కంచర్ల చలపతిరెడ్డి, సూరారం ఎల్లమ్మ భిక్షమయ్య, వార్డ్ సభ్యులు కర్ల వనమ్మ యాదగిరి, అండెం సత్యనారాయణ, చీరవేని సోమలక్ష్మిరామానర్సయ్య, పంచాయితీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ముక్కముల నర్సయ్య, అంజయ్య, లింగయ్య, సైదులు నరేందర్, ఉపేందర్ నవీన్, రఘు, యాదగిరి, కిష్టయ్య, శంకరయ్య, పుల్లయ్య, రాజమల్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు కష్టాలు తప్పవు


ప్రొసీడింగ్ పత్రాలను అందజేస్తున్న ప్రభుత్వ విప్

బొమ్మలరామారం : కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు కష్టాలు తప్పవని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత అన్నారు. శనివారం మండలంలోని రంగాపూర్ గ్రామంలో గృహలక్ష్మి పథకం లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఇందిరమ్మ ఇళ్ల పేరుతో కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ సొమ్ము పందికొక్కుల్లా తిన్నారని విమర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మచ్చ శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్‌గౌడ్, వైస్ ఎంపీపీ శోభ చంద్రమౌళి, కుషంగల సత్యనారాయణ, పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్ నర్సింహ, తహసీల్దార్ శ్రీనివాస రావు, ఎంపీడీఓ సరిత, ఎంపీటీసీలు ఏర్వ హేమంత్ రెడ్డి, కావ్య ఈశ్వర్ గౌడ్, ఫక్కీరు రాజేందర్ రెడ్డి, సర్పంచ్‌లు కుర్మిండ్ల దామోదర్ గౌడ్, నవీన్ గౌడ్, ఆంజనేయులు మన్నె శ్రీధర్ పాల్గొన్నారు.

ప్రజా చైతన్యయాత్రను విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

చౌటుప్పల్ : పీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి చేపట్టనున్న ప్రజా చైతన్యయాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్ అన్నారు. స్థానిక రాజీవ్ స్మారక భవనంలో శనివారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గ్రామాల నుంచి పెద్దసంఖ్యలో తరలివచ్చి యాత్రలో పాల్గొనాలన్నారు. ఈ సమావేశంలో ఐఎన్‌టీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోయ రామచంద్రం, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నర్సింహ, నాయకులు విజయ్, దోర్నాల శ్రీనివాస్, ఎర్ర విక్రమ్, ఏనుగు రవీందర్‌రెడ్డి, డిల్లీ చంద్రకళ, మాదగోని శేఖర్, రాచకొండ భార్గవ్, ఊదరి శ్రీనివాస్, తీగుళ్ల రాఘవేందర్, ఊదరి శంకర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి


కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

భువనగిరిరూరల్ : దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 9న చేపట్టనున్న మహా ధర్నాను జయప్రదం చేయాలని దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొల్లేపల్లి స్వామి పిలుపునిచ్చారు. మండలంలోని అనాజిపురం గ్రామంలో మహా ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలన్నారు. దివ్యాంగులపై జరుగుతున్న దాడులను, వేధింపులను అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తోటకూర లత మైలారం కిష్టయ్య, గునుగుంట్ల హరికృష్ణ, మైలారం రాఘవేందర్, నరసింహ, ప్రసాద్, కిరణ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వేములకొండ గ్రామాన్ని మండలం చేయాలి


నిరసన తెలుపుతున్న మహిళలు , నాయకులు

వలిగొండ : వేములకొండ గ్రామాన్ని మండలం చేయాలని మండల సాధన కమిటీ అధ్యక్షుడు ఎలగందుల అంజేష్ అన్నారు. శనివారం వేములకొండ గ్రామాన్ని మండలకేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ పలువురు మహిళలు బతుకమ్మ చీరలు తీసుకోకుండా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములకొండను మండలం చేయాలని అఖిలపక్షం నాయకులు 442 రోజులుగా నిరసన తెలుపుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు పరిపాలనా సౌలభ్యం కోసం వెంటనే వేములకొండ గ్రామాన్ని నూతన మండలంగా ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలని ధర్నా


ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

రాజాపేట : అర్హులందరికీ గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని గాంధీ సెంటర్‌లో ఇళ్లులేని నిరుపేదలకు గృహలక్ష్మి పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, ఎంపీటీసీ రాజు, నాయకులు సిద్దేశ్వర్, భగవాన్‌రెడ్డి, బూర్గు రాణి, మేక రమేష్, నర్సింగరావు పాల్గొన్నారు.

కొనసాగిన దీక్ష

భువనగిరిటౌన్ : ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట చేపట్టిన దీక్ష శనివారం కొనసాగింది. కార్యక్రమంలో మాయ కృష్ణ, వెంకటమ్మ, లలిత తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

భువనగిరిటౌన్ : మున్సిపలిటీ పరిధిలోని 14వ వార్డుకు చెందిన దాసరి పాండు ఇటీవల మృతి చెందాడు. ఆ వార్డు కౌన్సిలర్ గుండెగల్ల అంజమ్మ ఎల్లయ్య శనివారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మృతుడి కుటుంబానికి రూ. 10 వేల ఆర్థికసాయం అందజేశారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఇంద్రియాల గ్రామానికి చెందిన నిరుపేదలు గోపాల్, అంజయ్య కుటుంబాలకు శివకృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం, నిత్యావసర సరుకులను శనివారం ఫౌండేషన్ ప్రతినిధులు చింతల రామకృష్ణ, శనిగారం జగదీశ్వర్, సైదుగాని స్వామి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రమేశ్, సుర్వి బాల్‌రాజు, చింతల ఉపేందర్, ఎస్‌కే రసూల్, రాజశేఖర్, జింక శివ, మమేశ్, లింగం, పెద్దిరెడ్డి యాదగిరి, శివ, శెట్టి మల్లేశ్, సందీప్, శ్రీహరి, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన బిల్లులు చెల్లించాలి


భువనగిరిటౌన్ : కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలుపుతున్న కార్మికులు


భూదాన్‌పోచంపల్లి : బతుకమ్మ ఆడి నిరసన తెలుపుతున్నమధ్యాహ్న భోజన వంట కార్మికులు

భువనగిరిటౌన్ : పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్న భోజన బిల్లులు వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ అన్నారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మె శనివారం కొనసాగింది. సమ్మెలో భాగంగా కలెక్టరేట్ ఎదుట కార్మికులు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంట కార్మికులకు పూర్తి బిల్లులు, పెంచిన జీతం వచ్చే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాగుల వసంత, ప్రధాన కార్యదర్శి ముంతాజ్ బేగం, ఉపాధ్యక్షులు జిన్న కష్ణ, నాయకులు మణెమ్మ, లక్ష్మీ, సంధ్యా, నిర్మల, పద్మ, మమత, శ్యామ్, వాణి, సప్న, అనురాధ, అండాలు కష్ణవేణి, రాజమ్మ, తదితరులు పాల్గొన్నారు

కొనసాగుతున్న సమ్మె

భూదాన్‌పోచంపల్లి : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన వంట కార్మికులు చేపట్టిన సమ్మె శనివారం కొనసాగింది. సమ్మెలో భాగంగా మధ్యాహ్న భోజన కార్మికులు శనివారం బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి బోడ భాగ్య, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు మంచాల మధు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా పాఠశాలలో అల్పాహార పథకాన్ని ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. బిల్లులు రాని కారణంగా నిర్వాహకులు బయట అప్పులుతెచ్చి ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అంజమ్మ, వెంకటమ్మ, కమలమ్మ, సరోజ, అనసూయ, సాలమ్మ, లక్ష్మి, రమాదేవి, కనకమ్మ పాల్గొన్నారు.

కొనసాగుతున్న బతుకమ్మ చీరల పంపిణీ


ఆలేరురూరల్ : మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న నాయకులు


భూదాన్‌పోచంపల్లి : బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ రవీందర్‌రెడ్డి తదితరులు

ఆలేరురూరల్ : మండలంలోని శారాజీపేట గ్రామ పంచాయతీ ఆవరణలో శనివారం బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండ పద్మపర్వతాలు, ఉప సర్పంచ్ కంతి మహేందర్, వార్డు మెంబర్లు పసుల సురేష్ దూడల శ్రీధర్, పుట్టల స్వామి, మహేందర్, అనిత, బాలమణి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ధర్మారెడ్డిపల్లి గ్రామంలో శనివారం మహిళలకు బతుకమ్మ చీరలను సర్పంచ్‌ల ఫోరమ్, ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షులు సామ రవీందర్‌రెడ్డి, బత్తుల మాధవిశ్రీశైలంగౌడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుర్వి కాటంరాజు, కాసుల సత్యనారాయణ, లింగస్వామి, సుర్వి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని పెద్దకందుకూరు గ్రామంలోని మహిళలకు శనివారం గుండ్లపల్లి ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్ తండ్రి రామనర్సయ్య గౌడ్ జ్ఞాపకార్థం డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, ఉపసర్పంచ్ లక్ష్మీనారాయణ, రంజిత్ గౌడ్, ఉపేందర్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలిగా స్వాతి


స్వాతి

భువనగిరిటౌన్ : కాంగ్రెస్ మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలిగా కాలియా స్వాతిని నియమిస్తూ శనివారం ఆ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా స్వాతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడం ఖాయమన్నారు. తన నియామకానికి సహకరించిన భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, కాంగ్రెస్ నాయకులు బెండే లాల్‌రాజుకు కృతజ్ఞత తెలిపారు.

కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన వారికి సన్మానం



కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన వారితో జడల అమరేందర్‌గౌడ్

భువనగిరిటౌన్ : పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన 13 మందిని శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ జడల అమరేందర్ గౌడ్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు నిరుద్యోగులకు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సుధీర్, జేవై ఫౌండేషన్ అధ్యక్షుడు జడల యశీల్ గౌడ్, జిట్టా భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని దూదివెంకటాపురం గ్రామంలో పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన మంగ శిరీష, చామకూర మధులను శనివారం పలువురు యువకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెళకువలు నేర్పిన శిక్షకుడు బూడిద దినేష్, యువకులు రాజు, ప్రశాంత్, పవన్, మల్లేష తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలి

భువనగిరి రూరల్ : గ్రామ అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలని ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి అన్నారు. శనివారం మండలంలోని నమాత్ పల్లి, అనాజిపురం గ్రామాల్లో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్య, సర్పంచ్‌లు ఎదునూరి ప్రేమలతమల్లేశం, ల్లంల శాలినిజంగయ్య యాదవ్, ఎంపీటీసీ మట్ట పారిజాతశంకర్ బాబు, గునుగుంట్లకల్పన శ్రీనివాస్, ఉప సర్పంచ్ మైలారం వెంకటేష్, వార్డ్ మెంబర్లు బత్తిని నరేష్, జిట్టా అనితఅశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

రాజాపేట : ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ఎడ్ల స్వరూప రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పారుపల్లి గ్రామంలో మేడ్చల్ మెడిసిటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్‌కుమార్, డాక్టర్లు లోకేష్, ప్రత్యూష, మార్కెటింగ్ వెంకటాద్రి, నాగార్జున, సురేస్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, కాంగ్రెస్ నాయకుల అరెస్టు


భువనగిరి : పట్టణంలోని ఏకే ప్యాలెస్‌లో శనివారం జరిగిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని ప్రశ్నించిన పలువురు బీజేపీ, కాంగ్రెస్ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాయ దశరథ, కౌన్సిలర్లు బలరాం, రాకేష్, కవితా నర్సింహాచారి, టీపీసీసీ డెలిగేట్ రవికుమార్, కౌన్సిలర్ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి


మాట్లాడుతున్న చొప్పరి పరమేశ్వర్

గుండాల : అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలని మేధావుల ఫోరం జిల్లా కన్వీనర్, రిటైర్డ్ ప్రిన్సిపల్ చొప్పరి పరమేష్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మరాటి బీరప్ప, ప్రధాన కార్యదర్శి గంగాపురం రమేష్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు చేడె నాగయ్య, నాయకులు నరేష్, దయాకర్, యాదయ్య, లింగస్వామి, మల్లేష్, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన


సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ భూక్యా సుశీలరవీందర్ నాయక్

తుర్కపల్లి: మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో చేపట్టిన సీసీ రోడ్డు పనులను శనివారం ఎంపీపీ భూక్యా సుశీలరవీందర్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్‌తోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. తండాల్లో కూడా నేడు అంతర్గత రోడ్లు అభివృద్ధి చెందాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగారం మహేందర్, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, రాజయ్య, గణేశ్, సత్తయ్య, ప్రభాకర్, రాంరెడ్డి, అనిత, స్వాతి తదితరులు పాల్గొన్నారు.